
రవ్వల మేడ
అడపా చిరంజీవి

# రవ్వల మేడ

రచన

**అడపా చిరంజీవి**

9989043117

రచయిత చిరునామా:

**అడపా చిరంజీవి**

302, శ్రీసాయి నివాస్, ప్లాట్ నెం. 4,

ఎల్.ఐ.సి. కాలనీ, శ్రీనగర్ కాలనీ పోస్ట్,

హైద్రాబాద్-73.

e-book (kinige.com): September, 2014

© సర్వహక్కులు రచయితవి

కవర్ డిజైన్: **యం. స్వామినాథ్**, 9246565264

బుక్ వర్క్: **ముమ్మడి హరి ప్రసాద్**

వెల: 60/-



**శ్రీకృష్ణదేవరాయ పబ్లికేషన్స్,**

302, శ్రీసాయి నివాస్, ప్లాట్ నెం. 4,

ఎల్.ఐ.సి. కాలనీ, శ్రీనగర్ కాలనీ పోస్ట్,

హైద్రాబాద్-73.

# అడపా చిరంజీవి రచనలు

1. **గాలిబంగ్లా**
   (జ్యోతిచిత్ర వారపత్రిక సినిమా నవలల పోటీలో ఉత్తమ ద్వితీయ బహుమతి రూ. 2,500/- గెలుపొందిన రచన)
2. **ట్రంప్ కార్డ్**
3. **మృత్యుసింహాసనం**
   (ఆంధ్రభూమి వారపత్రిక నవలల పోటీలో కన్సొలేషన్ బహుమతి రూ. 2,500/- గెలుపొందిన అడ్వెంచరస్ థ్రిల్లర్ నవల)
4. **హవేలి**
   (ప్రియదత్త వారపత్రిక సీరియల్)
5. **మృతసంజీవిని**
   (ఉదయం దినపత్రిక సీరియల్)
6. **యమడేంజర్**
   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)
7. **ఆఖరి క్షణం**
   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)
8. **మరణ ముహూర్తం**
   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)
9. **ప్రేమపోరాటం**
   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)
10. **నిశాచరుడు**

11. రాబందుల రాజ్యం
12. సహస్రాక్షుడు
13. మరణ సరిహద్దు
14. దోషి
15. క్షణమొక యుగం
16. చీకటి కళ్లు
17. యమధర్మం
18. కింజోరి
19. యమపాశం
20. ది జంగిల్
21. ప్రవరాఖ్యుడు
22. మేరానామ్ జోకర్
(హాస్యకథా మణిహారం)
23. వనరాణితో రేరాజు
(శృంగార కథామంజరి)
24. ఈకథకు ముగింపు లేదు
(కరుణ రస కథామాలిక)
25. దెయ్యాలతో దెబ్బలాట
(భయానక రస కథాజగత్తు)
26. కపాలదుర్గం
(చిన్నారిలోకం మాసపత్రిక సీరియల్)
27. వజ్రాల దీవి
28. కోటలో పాగా

# రవ్వల మేడ

మరాళ దేశాన్ని ప్రతాపరుద్రుడు అనే మహారాజు ప్రజారంజకంగా పరిపాలిస్తున్నాడు. మహారాణి కాంతిమతి ఆయనకి అనుకూలవతి అయిన భార్య. ఎన్నో నోములు, వ్రతాలు, పూజలు పునస్కారాలు చేసిన పిమ్మట ఆ దంపతులకు వరపుత్రుడిగా జన్మించాడు వల్లభసింహుడు. అందువల్ల అతణ్ణి అల్లారుముద్దుగా పెంచారు. ఒక్క గడియ కూడా వల్లభుణ్ణి విడిచి వుండలేకపోయే వారు అతడు సకల విద్యల్లోనూ ఆరితేరాడు. వల్లభసింహుడికి విద్య నేర్పిన గురువులే అతడి ప్రజ్ఞాపాటవాలు చూసి అచ్చెరువొందారు. ఒకరోజు ఆ గురువులు మహారాజును కలిసి, "ప్రభూ! మీ పుత్రుడు సర్వ శాస్త్రాలను అలవోకగా అభ్యసించాడు. యుద్ధ విద్యల్లో ప్రావీణ్యతను సాధించాడు. ఒక్కమాటలో చెప్పాలంటే, అతడు గురువును మించిన శిష్యుడు" అని చెప్పగానే ప్రతాపరుద్రుడు పుత్రోత్సాహంతో మీసాలు మెలివేశాడు.

నవయవ్వనంతో చూపరులను ఇట్టే ఆకర్షించే వల్లభసింహుడు అందంలో మన్మథుడే! విద్యాకాలాన్ని సద్వినియోగం చేసుకున్న అతడికిప్పుడు దేశదేశాలు తిరిగి రావాలని బుద్ధి పుట్టింది. తన కోరికను ఆప్తమిత్రుడు జయంతుడికి

చెప్పాడు. మంత్రి కుమారుడైన జయంతుడు ఆలోచనలో పడ్డాడు. ఓ గడియ తర్వాత తలవూపి, "మిత్రమా! నీ యోచన దివ్యంగా వుంది. లోకాన్ని చుట్టి వచ్చినవాడికి జ్ఞానం పెరుగుతుంది. మన గురువుల భాషలో లోకజ్ఞానమంటే అదే కదా! నాకు పట్టలేనంత ఆనందంగా వుంది. ఈ ప్రయాణానికి నేను సిద్ధమే!" అన్నాడు.

"ఇక్కడే ఓ చిక్కువుంది. మా తల్లిదండ్రులు నా ప్రయాణానికి అంగీకరించరు" సందేహంగా అన్నాడు వల్లభసింహుడు.

"నీవన్నది నిజమే...నీ వెంట వెళతానంటే మా పితృదేవులు అభ్యంతరం చెప్పరు. మరి ఇప్పుడెలా? చెప్పకుండా వెళ్లిపోతే ఎలా వుంటుంది?"

"చెప్పకుండా వెళ్లి తల్లిదండ్రులను క్షోభపెట్టడం మంచిది కాదు. వారి అనుమతితోనే నా ప్రయాణాన్ని సుగమం చేస్తాను" అని చెప్పిన వల్లభసింహుడు ఆ సాయంత్రవేళ ఉద్యానవనంలో విహరిస్తున్న తల్లిదండ్రులను కలిసి, వారి ఆశీర్వచనం తీసుకున్న తర్వాత అసలు విషయం చెప్పాడు.

కొద్ది సమయం వాళ్లు జవాబు చెప్పలేకపోయారు. కళ్లముందు ఆనందంగా తిరుగాడుతున్న పుత్రుడు కొంతకాలంపాటు కనిపించడంటే ఏ తల్లిదండ్రులు మాత్రం సంతోషిస్తారు?

"నాయనా! మాకు ఇలాంటి సమస్యను తెచ్చిపెట్టావేమిటి?" అని ఆందోళనగా అడిగింది అతడి తల్లి కాంతిమతి.

"ఎంతోకాలం కాదమ్మా...ఇలా వెళ్ళి, అలా వస్తాను" ధైర్యం చెప్పడానికి అన్నాడు.

మాతృహృదయం తల్లడిల్లిపోగా, ఆమె ఎంతగానో నచ్చజెప్పడానికి ప్రయత్నించింది.

"అమ్మా! లోకసంచారం చేస్తే విజ్ఞానం సముపార్జించవచ్చని గురువులు చెప్పిన మాట సత్యమే కదా!"

అప్పటివరకు మౌనంగా వున్న ప్రతాపరుద్రుడు సాలోచనగా తలవూపి, "నీవన్నది నిజమే వల్లభ...అయితే మా అంగీకారాన్ని తెలుపడానికి రెండు రోజుల సమయం కావాలి" అన్నాడు.

''మీ ఇష్టం నాన్నగారూ...మీరు మనస్ఫూర్తిగా అంగీకరిస్తే ప్రయాణమౌతాను. నా మట్టుకు నాకు ఇతర రాజ్యాలలోని వింతలు, విడ్డూరాలు తెలుసుకుని రావాలని వుంది. అలా తిరిగిరావడం వల్ల దేశ దేశాల్లోని పరిపాలనా విధానాలు ఎలా వున్నాయో తెలుసుకోవచ్చు. పైగా నాకు చాలా ఉత్సాహంగా వుంది. ఆపై మీ ఇష్టం, వెళ్లవద్దని శాసిస్తే వూరుకుంటాను" అని చెప్పాడు వల్లభసింహుడు.

* * *

జ్యోతిష్య శాస్త్రంలో ఉద్ధండపండితులను పిలిపించాడు మహారాజు. ఆయనకి ఎదురుగా వినమ్రంగా కూర్చున్న ఆరుగురు పండితులు తాళపత్ర గ్రంథాలను తెరిచి పరిశీలించసాగారు. యువరాజు జన్మ సమయం, తిథి, నక్షత్రాలను బట్టి వేళ్ళమీద లెక్కించసాగారు.

ఓ గడియ తరువాత ఆ పండితులు కూడబలుక్కున్నారు. మహారాజు మౌనంగా వారి చర్యలను గమనించసాగాడు.

చివరికి ఓ పండితుడు ప్రతాపరుద్రుడి వైపు చూసి "ప్రభూ! యువరాజు వారి జాతకం దివ్యంగా వుంది. ఎంత వెదికినా దోషమేమీ కనిపించడం లేదు. అయితే గడియలు, విగడియలను బట్టిచూస్తే, శని కొంచెం వక్రగతిన చూస్తున్నాడు. ఈ ప్రయాణకాలం కాస్త అనుకూలంగా లేదనే చెప్పాలి" అంటూ

భయంతో నసిగాడు.

మరో పండితుడు తలవూపి, "మహారాజా! మీరు తప్పుగా భావించరాదు. శాస్త్రంలో వున్నది, వున్నట్టుగా చెప్పడమే మా పని. ప్రయాణకాలం అనుకూలంగా లేదు" అని ఖచ్చితంగా చెప్పాడు.

"అయితే దీనికి పరిష్కారం లేదంటారా?" ఆందోళనగా ప్రశ్నించాడు ప్రతాపరుద్రుడు.

మొదటి పండితుడు గొంతు సవరించుకుని "ఉంది ప్రభూ! పడమర దిశ తప్ప ఏ దిక్కుకైనా ప్రయాణించమనండి. క్షేమంగా వెళ్ళి, శీఘ్రంగా తిరిగి వస్తాడు. కానీ పడమర దిక్కుగా ప్రయాణిస్తే మాత్రం ప్రమాదం. ఘోరమైన చిక్కులు తప్పవు. తిరిగి వస్తాడో లేదో, ఎంత కాలానికి వస్తాడో తెలియదు. శాస్త్రరీత్యా హెచ్చరిక చేస్తున్నాం. మిమ్మల్ని ఆందోళనకు గురి చేసినందుకు మన్నించండి మహారాజా!" అని అన్నాడు.

ఆ జ్యోతిష్య పండితులకు ధనపు సంచులు ఇచ్చి పంపించి, రెండు గడియల కాలం మౌనంగా యోచిస్తూ వుండిపోయాడు ప్రతాపరుద్రుడు. శాస్త్రాన్ని కాదనడానికి లేదు. ఆ ఉద్ధండ పండితుల మాటలను కొట్టి పారేయడానికీ లేదు. కానీ ఈ విషయం తెలిస్తే కాంతిమతి భయపడుతుంది. అంతటితో వూరుకోక వల్లభుడి ప్రయాణం ఆపిస్తుంది...అనుకున్న మహారాజు అసలు విషయాన్ని కాంతిమతికి తెలియనివ్వలేదు. పండితులు ఏమన్నారని ఆమె అడిగితే "దివ్యంగా ఉందన్నారు. వల్లభుడికి ఈ యాత్ర విజయసూచకమన్నారు" అని అబద్ధం చెప్పాడు.

ఆ తరువాత పుత్రుడికి తన అంగీకారాన్ని తెలియజేసి, "చూడు నాయనా! నీ ప్రయాణాన్ని వీలైనంత త్వరగా ముగించి రావాలి. మేము నీకోసం వేయి కళ్లతో ఎదురుచూస్తూ, నీ క్షేమంకోసం పూజలు చేయిస్తూ వుంటాము. మరొక

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ravvala+Meda**

* * *